# శ్రీ గురుభ్యోనమః

## శ్రీ కృష్ణుని జననం సందర్భం Jan 2019

Sai Varanasi : For those of you who are into Hindi😉🙏

छोटा कन्हैया
है अपना प्यारा,

जन्म लेते ही
भर दिया जगत में उजियारा।

देवकी और वसुदेव
का दूलारा,

बन गया नन्द यशोदा की
आँखों का तारा।

गोपी गोपिकाओं के संग
की बहुत चतुराई,

मार के असुरों को
अपना असली रूप दिखाया!

पर्वत को उठा कर
व्रज वासियों को बचाया,

कालिया के सर चड़
कितना नाच नचाया।

मीरा बाई का
गोपाल गिरिधारी
गोविन्द गोपाल
कह कर पुकारी।

जी भर जाता
इनके गुण सुनते
मन में बस कर
मधुर धुन छेड़ते।

🙏🙏🙏

Haritha Basireddy

శ్రీకృష్ణం సుందర నాయకం బాలకృష్ణం
పరమరుషుల పరి పరి ప్రార్ధనల ఫలం
సురముని వందిత బాలం గోపాలబాలం
ఆదిశేషువే మన బలరామం
రోహిని సుతుడై జనియించె మన బలభద్రం
ఆదిపురుషుడే మన బాలకృష్ణుడు వాసుదేవం
శ్రావణ బహుళాష్టమే మన కన్నయ్య జన్మదినం
ప్రతి యిల్లు నన్దనవనం
వింతలుగొలిపే శ్రీకృష్ణ జననం పరిపూర్ణావతారం
మధురాపురిలో దేవకీసుతుడై జనియించె మన మదనగోపాలం

పరిమళాలు వెదజల్లే కస్తూరి తిలకంతో రాజిల్లే సంకర్షణం
ముత్యాలమాలలతో పట్టుపీతాంబరాలతో నెమలి పింఛముతో శోభిల్లే మన ముకుందం
మురిపాల నగుమోముతో నడయాడే సుందర మాధవం
పాలబుగ్గలతో మెరయు శ్రీధరం దేవకీహృదయానందం
వీనుల విందుచేయు రూపం తులసీ ప్రియం వసుదేవాత్మజం
అరచేతి వెన్నముద్దతో దోగాడే పసికందే మనబాలం వేణుగోపాలం
ముద్దులొలికే రసజ్ఞతా స్వరూపం యశోదావర్ధనం చిన్నికృష్ణం
బాలగోపాలనలరించే కేశవం దేవం భక్తవత్సలం
యమునాతీర విహారి అధోక్షజా నన్దగోపప్రియం
యశోదమ్మను పరుగులు తీయించిన మన చిలిపి బాలం
దామోదరం
హృదినెన్నే రాసం బృందావన విహారి రాధికాహృదయం
మదిదోచే పావనపురుషం మురారి మన మేఘశ్యామం
సుందరం బహుసుందరం నీ లీలలు అచ్యుతం
ప్రియాతిప్రియం నీ చరితం పద్మపత్రాక్షం మధుసూదనం
మధురాతి మధురం నీ గానం మధురాధిపతే గోపబాలం
శ్రేయోదాయకా సమ్మోహనం నీ సఖ్యం గోవిందం
మురళీగానలోలా నారాయణం మునిజన వందితం

# శ్రీ గురుభ్యోనమః

మునిజనుల నలరించే విష్ణుం గోవర్ధనగిరిధారీ రాధేశ్యాం

ఆర్తితో ఆశ్రయించగా శ్రీకైవల్యంబు నొసగే ఘన సచ్చిదానందం

శరణాగత వత్సలం ప్రాణేశా నమామి జయ జనార్దనం

కృపాసముద్రం సద్గురుం సతతం శ్రీకృష్ణం భజే

Madhuri Vitala

The little Krishna from Mathura who came with me.

"నీవే తల్లివి తండ్రివి

నీవే నాతోడు నీడ నీవే సఖుడా

నీవే గురుడవు దైవము

నీవే నా పతియు గతియు నిజముగా కృష్ణా!

Siri Balu:

శ్రీమద్భాగవతమా !భగవత్ ప్రసాదమా!! శ్రీమన్నారాయణుడు రుచిచూసి పరంపరగా వ్యాసునికి ఇచ్చిన దివ్య ప్రసాదమా ! మోక్షార్థుల ఆకలికి శుక మహర్షి అమ్మగా అందించిన పావన జ్ఞానమా ! ఎన్ని స్మరణలు మారినా అత్యంత పవిత్రమై మిగిలిన మధురమా ! దేవతలు స్వీకరించిన అమృతము నీ ముందు తుచ్ఛము. పరమాత్మ అవతారములను కను విందుగా నీలో కలుపుకుని భక్తికి భండారము అయ్యావు. భాగవతుల భక్తి అనే ఆకలికి అన్నమయ్యావు. జ్ఞాన దాహానికి పావన గంగపైనావు. పాపులకు ప్రాయశ్చిత్తమైనావు గృహస్థులకు గురువైనావు. సన్యాసులకు జపమైనావు. మహాత్ములకు యోగులకు కర్షణ శక్తిపైనావు. వ్యాసుని అష్టాదస పురాణాలలో తలమానికం అయినావు. నీవు విని తపించవలసిన గ్రంధానివి. త్రాగి తరించవలసిన ప్రసాదానివి. భవరోగమని తెలియక బతికేస్తున్న జీవునికి దయతో అందించిన ఔషధానివి. అప్రతిహతమైన అనుగ్రహానికి వారధివి. పరమాత్మలో లయం అయ్యేవరకు చేయవలసిన స్నేహానివి. రాయిని సైతం కరిగించగల భావానివి. భాగవతమా ! భగవత్ ప్రసాదమా !!. ఇహ పరాలకు మధ్య సింహద్వారానివి. బాహ్య అంతర్ ప్రపంచములలో అజ్ఞానమును పోగొట్టే శృతిసార ఆద్యాత్మ దీపానివి. ఓ భాగవతమా! నిన్ను స్వీకరించిన జీవులకు నియమబద్ధ, ధర్మబద్ధ, భక్తిపూర్వక, జ్ఞానసహిత జీవితాన్ని

అందించే సంపూర్ణ పరబ్రహ్మ స్వరూపానివి. కోట్ల బ్రహ్మ లు మారినా భగవత్ ప్రసాదమై మిగిలిన అక్షయ వేదానివి భాగవతానివి. ఆ పరబ్రహ్మమైన శ్రీ కృష్ణునికి జన్మనిచ్చిన మాతృమూర్తివి. శ్రీమద్భాగవతమా! శ్రీకృష్ణ స్వరూపమా! ఎంగిలి కాని నా ఆత్మను నీకు అర్పణ చేయాలని ఉందమ్మా 🙏

# శ్రీ గురుభ్యోనమః

Rama Jayanti: ఏమి నోము నోచితివమ్మ యశోదమ్మ! సాక్షాత్తు పరబ్రహ్మనే కన్నావు (చూశావు) బ్రహ్మ కూడా తన కన్నా నువ్వే గొప్ప అని కీర్తించిన అదృష్టం నీది. మాకు కూడా దయతో నేర్పింపవమ్మ నీ దివ్యమైన పూజలు పరమాత్మ తనకు తానుగా నీ కోసం దిగి వచ్చిన జపతపాలు. ఎంత ముచ్చటగా తీర్చి దిద్దావమ్మ మా ముద్దు లొలుకు చిన్ని మగవాన్ని! ఎంత ప్రేమతో కస్తూరి తిలకం లిఖించావు మా రాతలన్నీ లిఖించే నాథుడికి. ఎంత మురిపెంతో కురులు ముడిచావు కరి మోక్షణ ప్రదాయకుడికి. నెమలి పింఛం నేర్పుగా తురిమి మారాములు మరిపింప కొమ్ము బూరా చేతికిచ్చి ఎంత విస్మయ పడ్డావో బుజ్జి బంగారు నోయగాలకి. ముడిచిన పెదాల ముద్దు ముత్యమే నాసాగ్రాన నవ మౌక్తికమవగా మురిసి బాల హరికి పదే పదే హరి రక్ష పెట్టిన నీ సౌభాగ్యమేమని వర్ణించను. ఒక్కొక్క కంఠాభరణం వరుసన పేర్చితివి ముక్కోటి భువనాలు తీర్చిన మొనగాడికి. బుజ్జి బొజ్జలో దాగిన బ్రహ్మాండ మాయని ఒద్దికగా దాచే పట్టు పీతాంబరం కట్టి మా బంగారు కొండని ఒడిలో కూర్చోపెట్టుకుని ఆయన రూపుదిద్దిన చందమామని ఆయనకే చూపిస్తూ మురిసి పోతున్న మహా భాగ్యశాలీ నీకు జేజేలు. కోటి దండాలు. దయతో చెప్పవమ్మ నీ అదృష్ట రహస్యం🙏

Rama Jayanti: అయ్యయో ఇంకా కాళ్ళ పట్టీలు బంగారు మొలతాడు మిగిలి పోయాయి. Next round

Sai Varanasi: Wow! Emotionally charged!

Great “ aarti” and “adrata” in literary outpour🙏🙏

Will share two simple feelings ...

కృష్ణ జన్మదినం సందర్భంగా కలిగిన రెండు ఆలోచనలు :

చెరసాల లో జన్మించి

దేవకీ వసుదేవుల సంకెళ్ళు తెంచి

తాళాలు  విడిపించావు ,

మరి నా హృదయం అనే చెరసాల లో చేరి నా భవబంధాలు అనే సంకెళ్లు తెంచి

ఈ లోకం అనే గది  తాళాలు తొలగించి

నాకు జ్ఞాన ప్రసాదం ఎన్నడో మరి !?

మథుర లో జన్మించి

నందవ్రజ ప్రయాణం

నీ మాయే కదా ?

వేచి వెయ్యి  కళ్ళ తో ఎదురు చూస్తున్న పంచభూతాలను నీ రూపం చూసే భాగ్యం కలిగించిన అవకాశం కాదా ?

🙏

Thank you Vidya and Rajeswari M gaaru for "the corrections"!😍😍

Siri Balu: ఓ యశోదమ్మా ! నీవు నవ మాసాలు మోసి కృష్ణుని కన్నావు. నేనూ తొమ్మిది స్కందములు హృదిలో మోసి కృష్ణుని కన్నాను. (చూశాను) నీవు గోపకాంతవు. నేను గోవిందుని కాంతను. నీవు ఆ కన్నయ్యకు మాతృమూర్తివి. ఆ కన్నయ్యే నాకు తల్లీ తండ్రీ గురువు దైవము అన్నీనూ. యశోదమ్మా ! నీ కన్నయ్య నడకలు వస్తే నీ చేతి నుండి జారిపోతాడు. నా కన్నయ్య నడతలు నేర్పి తన దగ్గరకు చేర్చుకుంటాడు. నీ కన్నయ్య నీవు పెట్టే వెన్న చాలక పక్కిళ్ళకు వెడతాడు. నాకన్నయ్య వెన్నకంటె మధురమైన భక్తిని నేర్పి నా హృదిలోనే ఉండిపోతాడు. యశోదమ్మా! నీ కన్నయ్యఅల్లరి చేస్తే తాటితో రోటికి కట్టేస్తావు. నాకన్నయ్య నా మనసు అల్లరి చేసి దారి తప్పితే తన పాదపద్మములకు కట్టేసుకుంటాడు. నీ కన్నయ్య మట్టి తిని నోటిలో క్షణ కాలం విశ్వరూపాన్ని చూపాడు. మరి నా కన్నయ్య మట్టి కరిచిన నా బుద్ధికి ప్రేమతో విశ్వమంతా తానే ఉన్నాడని చూపుతున్నాడు. నీ కన్నయ్య పూతనను చంపితే నా కన్నయ్య మృత్యు భయాన్ని చంపాడు. నీ కన్నయ్య శకటాసురుని సంహరిస్తే .. నా కన్నయ్య దేహభ్రాంతిని సంహరిస్తాడు. నీ కన్నయ్య కాళింగ మర్ధనం చేస్తే నా కన్నయ్య అరిషడ్వర్గ మర్ధనం చేస్తున్నాడు. నీకన్నయ్య పుట్టగానే మీకు సిరిసంపదలు తెచ్చాడు. నాకన్నయ్య నా మదిలో పుట్టగానే ఉత్కృష్టమైన మోక్షమునే అందించగలడు. ఓ యశోదమ్మా పరబ్రహ్మమే పాపడై నీ ఒడిలో ఉన్నాడు. అమ్మా ! ఆ పరబ్రహ్మమే సర్వమై నా హృదిలో ఉన్నాడు 🙏

నవ మాసాలు మోసి కన్నాను అని అనుకుంటున్న యశోదమ్మతో ... మనమందరమూ యశోదమ్మలమే అని తెలుపుతూ ...🙏👆

Rajeshwari M

కృష్ణ గోవింద హే రామ నారాయణా !

మాధవ మధుసూదన, ద్వారకా నందన!

దేవకి వసుదేవుల పుణ్యఫలమా!

నందయశోదల భాగ్యమా !

రేపల్లె ప్రజలకు చంద్రమా !

రాధామానస గీతామా !

గోపకాంతల మానస చోరుడా! ||కృష్ణ||

భక్త మానస చందన,

గురుభ్యోనమః వందన

గురువులైన సామవేదం షణ్ముఖులు ఇచ్చిన భాగవత కథాసారమా!

వందనాలు, వందనాలు చిన్ని శ్రీకృష్ణుడా! ||కృష్ణ||

Sai Varanasi:

After reading all the detailed descriptions , songs, lullabies 😉

A warm welcome to one and all,

Let us behold

the "birth" of little Krishna,

A miracle, none too small!

The birds and beasts,

Flowers and trees,

Rivers and the seas,

All the five elements

Are filled with joy and peace!

The wind is blowing ever so gently,

As if singing a lullaby, melodiously,

The stars are shining ever so brightly,

To brighten the path that the Lord will tread, duly!

The guards and cruel Kamsa

dozed off into deep slumber,

What else to expect

from people of that caliber!

Devaki and Vasudeva

held onto their breath, tight,

As they saw the miracle unfold right before their sight,

It was not a "baby"

that they perceived,

But a magnanimous " form",

clad in an attire,
dazzling golden silk.
HE appeared complete
with all decor,
discus, conch, mace and the lotus
in HIS hands, four!

They sang HIS praises,
exalted HIS glories,
and did exactly as HE said,
without any worries !

The chains that bound them
simply broke away,
The locks fell apart and opened the doorway.
The river, Yamuna, flowing with high tides, merrily,
held it's excitement and
made way for the little baby!

A dear little fellow that HE is,
steals our heart and mind
simultaneously,
HIS every deed is full of decorum,
every word spoken,
a doctrine for a forum!

The "name" that purifies us of sins, galore,
A "form" that mesmerizes
even "realized souls"!

We are all in a festive mood,
let us gather to hear HIS stories,
dance ,chant and sing HIS glories,
For these are the soul's real "food"!

We are HIS herd!
We are HIS own!
HE shines through each one of us,
Let us keep that light aglow!

Lalitha India: సీ. కుప్పించి ఎగసినఁ గుండలంబుల కాంతి
గగన భాగంబెల్లఁ గప్పి కొనఁగ
నుఱికిన నోర్వక యుదరంబులోనున్న
జగముల వ్రేఁగున జగతి గదలఁ
జక్రంబుఁ జేపట్టి చనుదెంచు రయమునఁ
బైనున్న పచ్చని పటము జాఱ
నమ్మితి నాలావు నగుఁబాటు సేయక
మన్నింపు మని క్రీడి మఱల దిగువఁ

తే. గరికి లంఘించు సింహంబు కరణి మెఱసి
నేఁడు భీష్మునిఁ జంపుదు నిన్నుఁ గాతు
విడువు మర్జున! యనుచు మద్విశిఖ వృష్టిఁ
దెరలి చనుదెంచు దేవుండు దిక్కు నాకు.

Lalitha India: రథం మీద నుంచి కుప్పించి ఎగసి నేల మీదకి దూకేటప్పుడు కృష్ణుని చెవుల రత్నకుండలాలు కిందికీ పైకీ ఊగి వాటి కాంతి ఆకాశమండలాన్నంతటినీ కప్పుకున్నది. ఎగిరి దూకేసరికి ఆయన కుక్షిలో ఉన్న భువనాల బరువుతో జగత్తు అదిరిపోయిందట. చక్రాన్ని చేపట్టి వేగంతో పరుగెత్తే ఆయన భుజాల మీద ఉన్న పీతాంబరం ఒకవైపు ఆ ఒడుపుకు జారిపోతున్నదట. అనూహ్యమైన ఈ చర్యకు అర్జునుడు తనూ దిగి కృష్ణుని ఒక కాలును పట్టుకుని నిలిపే ప్రయత్నంతో-నా యోగ్యతను నగుబాటు చెయ్యకని వేడుకుంటున్నాడు. ఏనుగు మీదకి లంఘించే సింహంలా ఉరకలు వేస్తూ – 'ఇవాళ భీష్ముణ్ణి చంపి నీ మార్గాన్ని నిష్కంటకం చేస్తాను, నన్ను ఒదిలిపెట్టు అర్జునా' అంటూ – ముందుకొస్తున్న ఆ దేవుడు – నా బాణాల దెబ్బకు వడలి, ఉత్తేజితుడైన ఆ పరమేశ్వరుడు – నాకు దిక్కు అగు గాక!

Lalitha India: కృష్ణో రక్షతు నో జగత్త్రయ గురు: కృష్ణం నమస్యామ్యహం
కృష్ణేనామరశత్రవో వినిహితా: కృష్ణాయ తుభ్యం నమ:
కృష్ణాదేవ సముత్థితం జగదిదం కృష్ణస్య దాసోస్మ్యహం
కృష్ణే తిష్ఠతి సర్వమేతదఖిలం హే కృష్ణ రక్షస్వ మాం
– ముకుందమాల స్తోత్రం 32

(ఈ శ్లోకమున చమత్కారము గ విభక్తులన్నిటిలోను – అనగా ప్రథమా విభక్తి మొదలు సప్తమి విభక్తి వరకును, సంబోధన ప్రథమావిభక్తితో సహా — కృష్ణ శబ్దమును నిర్దేశించి స్తుతించుచున్నారు.)

కృష్ణుడు జగత్రయ గురువు. మమ్ములను రక్షించుగాక! కృష్ణుని నేను నమస్కరించు చున్నాను. కృష్ణుని చేత రాక్షసులు చంపబడిరి. కృష్ణుని కొరకు నమస్కరించు చున్నాను. కృష్ణుని నుండి ఈ జగత్తు బయటపడినది. కృష్ణునకు నేను దాసుడను. కృష్ణుని యందే ఈ సర్వజగత్తు నిలిచియున్నది. ఓ కృష్ణా! నన్ను రక్షింపుము.
Lalitha India: కృష్ణస్తు భగవాన్ స్వయం, పరబ్రహ్మ గురించి చెప్పలేం. అది అనుభవైక వేద్యమే

శ్రీకరం తల్లీ యశోదమ్మా!🙏
శుభకరం నన్దగోపయ్యా!🙏
పరమాత్మ రాకకు శ్రీకారం మీ తపంబులు 🙏

చల్లని కన్నయ్య గోకులం రాకతో

ప్రకృతి సైతం ఆసాంతం పరవశించగా
సకల విద్యలకు ఆదిమూలంబైన
సకలనిధులకు ఆధారభూతుండైన
ఘన సచ్చిదానంద పరబ్రహ్మను చేరదీసితిరే
మాతాపితరులు దైవసమానులనిరే
పరబ్రహ్మను పుత్రునిగా పొందిన విజ్ఞులు మీరు
తల్లీ కల్పవల్లీ! దైవాన్నే ఒడిని బాసిన భాగ్యశాలివమ్మా!
జీవ నదీ నదంబుల ప్రకృతి సోయగాలతో
పచ్చని పైరులు, పాడి పంటలతో
పచ్చని తోరణాలు రంగవల్లులతో
గోకుల లోగిళ్లన్నీ తళతళలతో
ఆనందదాయకం నందగోకులం ఐశ్వర్యప్రదం
దీపమున్న వెలుగు వెలయునట్టు
ఒకరికి నొకరై జంటగా చేయి చేయి కలిపి
పరమపురుషునికి సేవలు సలిపిన
ధర్మపరులైన మీరు ధన్యచరితులు
సర్వస్వము కన్నయ్యకు మీరర్పించగా
జన్మ సాఫల్య మొంది త్యాగధనులైతిరి
కన్నయ్య ఆలనా పాలనలతో, ముద్దుముచ్చట్లతో
మీరు మోహన సాగరమున మునకలేయగా
మొహమే మీకు మటుమాయ మయ్యె
ప్రేమ శాంతి కారుణ్యాల మేలిమి భావాల సారమే
జాతిరత్నమై వెలుగొందే మాణిక్యం బాలగోపాలం
ఆకలితో నలమటించే జీవులను చేరదీసే
కారుణ్యమూర్తి కన్నయ్య
ముద్దులొలికే పరిపూర్ణ ప్రేమమూర్తిని సేవించిన
మీచేతులు ధన్యం, చూపులు ధన్యం
మీనడతలు ధన్యం, సర్వస్వం ధన్యం

మీభాగ్యమే మహాద్భాగ్యంబు

మీపాదరజమును మస్తకమున దాల్చి

ముకుళితహస్తాలతో మిము నిత్యము సంస్మరించెదము🙏

మాహృదిలో నిరంతరం బాలసుందరుడివై గ్రోలునట్లు దీవింపుడు!🙏

🙏🙏🙏🙏🙏🙏🙏🙏🙏🙏🙏🙏🙏🙏🙏
సతతము మాకు అండ నీవే దేవా కన్నయ్యా!🙏

మాయ మాదరిచేరనీయకు దేవా!🙏

నిత్యము మహిత భక్తి శక్తులతో సల్పుదుము నీ సేవ🙏

నిరతము నీ సాయమే మాశక్తి! ఈ సత్య నిరంతరం గ్రోలుటే ముక్తి!🙏

మాకు ఎల్లవేళలా సాయపడుము ఓదేవా! 🙏

🙏శరణం గోపాలా!🙏

సర్వం శ్రీకృష్ణచరణారవిందార్పణమస్తు